పరాంకుశం వాచి చూచుకున్నాడు. సైకిలు మెట్లమీద నుంచి దించి ఆఫీసుకు బయల్దేరబోతుండగా ''ఏమండోయ్ శ్రీవారూ ఒక చిన్నమాట''..వెనక నుండి, వినపడింది. వెనుదిరిగి చూసేసరికి తన శ్రీమతి ప్రభే తనని పిలుస్తోంది. ఆశ్చర్యం, ఆనందం కల్గా సైకిలు స్టాండు వేసి లోపలికెళ్లాడు.



నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించ కూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

# పాపం పరాంకుశం

-సిహెచ్. సత్యగాంధీ



''ఈరోజు సాయంత్రం త్వరగా వచ్చెయ్యాలి. వస్తూనే ఒక కునేగా సెంటు బాటిల్, మంచి ఖరీదయిన అగరబత్తి ప్యాకెట్, ఓ పాతిక రూపాయలు మల్లెపూలు తీసుకురండి. మరచి పోవద్దు'' అంటూ వుత్సాహంగా చెప్తున్న భార్యవేపు చూచి తన చెవుల్ని తానే నమ్మలేకపోయాడు.

''ఏమిటోయ్ ఈరోజు అంత విశేషం'' ఆత్రుతగా అడిగాడు.

''అంతా సస్పెన్సు..మీరు రావలసిందే..అవి అన్నీ తేవలసిందే'' నంటూ సమాధానం కోసం ఎదురుచూడకుండా పెద్దకళ్లతో ఓ సంజ్ఞపారేసి లోపలికెళ్లి పోయింది ప్రభ.

సైకిలు వెళుతోందేకాని పరాంకుశం మనస్సు గాలిలో తేలిపోతోంది. ఈరోజు తారీఖు జూన్11. జూన్ 10న తన పెళ్లి రోజు. అయితే ఈరోజు..గతం జ్ఞాపకం వచ్చి వుక్కిరిబిక్కిరి అయి ఎదురుగా వస్తున్న స్కూటరిస్టుకు డాష్ యివ్వబోయి ఈలోకంలోకి వచ్చాడు పరాంకుశం.


తల్లి, తండ్రి, తమ్ముడు, చెల్లాయిల సమక్షంలో నిన్న తమ పెళ్లిరోజు ఏదో ఆరెండు చిన్న గదులలోనే అయిందనిపించారు. రాజమండ్రిలో సర్కస్ బాగుందని, చూపించమని తమ్ముడు, చెల్లాయి పట్టుబట్టడం మూలంగా తల్లికి తండ్రికి తప్పనిసరి అయి వాళ్ళను తీసుకొని ఈరోజు వుదయాన్నే రాజమండ్రి రెండు రోజులుండేలా వెళ్లడం, తన ఇరుకు వసతే విశాలమవడం గుర్తుకొచ్చి..అసలు విషయం అదే అనే నిర్ణయానికొచ్చాడు! ఎన్నాళ్లకు యీ సగటు మానవునికి జన్మానికో శుభరాత్రి ఏర్పాటయింది అనుకుంటూ ఆ పరమేశ్వరునికి మనస్సులోనే ధన్యవాదాలు సమర్పించాడు.

ఆఫీసు రిజిస్టర్‌లో సంతకం చేసి వచ్చి తన సీటులో కూర్చొన్నాడన్నమాటే గాని ఏ ఫైలు ముందుకు కదలడం లేదు. ఏవో రెండు ఫైళ్లు గంటకొకటి చొప్పున గబగబ రెండు రిమార్కులు వ్రాసి, ప్రక్కన ఇనీషియల్ పారేసి మేనేజరు చేతులు మీదకు పంపేశాడు.

తన శ్రీమతి, మొదటిసారిగా కోరిన కోరికే మనస్సును నిలకడ లేకుండా చేసి పారేస్తుంటే ఊహల్లో వూయల్లో సాగిపోతున్న సమయంలో...

''ఏమయ్యా! అంకుశం ఈపాటికి రోజూ ఏవో జోకులు పేల్చేవాడివి ఈరోజు ఏంటి వచ్చిందగ్గర్నుంచి జుట్టుపీక్కుం టూ కూర్చున్నావు'' అన్న హెడ్ గుమస్తా రామనాథం ప్రశ్నకు తను జుట్టుపీక్కుం టున్న సంగతి గుర్తుకొచ్చి చేతులు దించేసాడు.

''ఏం లేదుసార్! మా ఆవిడ...'' లేచి దగ్గరకు వెళ్లి అసలు విషయం ఆయన చెవిలో వేశాడు. ఆయనేమన్నా ముడివిప్పి చెప్పగలడేమోనన్న ధీమాతో




Aకార్టూన్

''నీవెక్కడి మగాడివయ్యా! ఇంట్లో అందరు రాజమండ్రి వెళ్లారంటున్నావు. నిన్న పెళ్లిరోజు చేసుకున్నావు. నీ భార్య మల్లెపూలు, సెంటు లాంటివి తెస్తూ తొందరగా యింటికి వచ్చెయ్యమందంటావు. ఇంకా అర్థం కాకపోవడమేమిటి నీ సుట్టిబుర్రకి'' అంటూ గట్టిగా అరిచేడు అందరూ వినేలా ఆ హెడ్ గుమస్తా సత్తి.

టైపిస్ట్ నీరజ, బి.రామారావు, బి.కుటుంబరావులు ఆయన మాటలు వినేశారు. పరాంకుశం కేసి ఓ మెప్పుకోలు చూపులు చూస్తూ

''వ్వాట్ సార్! ఈరోజు మీ...అదే...కంగ్రాచ్యులేషన్స్..ప్రొసీడ్..పర్మిషన్ పెట్టి పొండిసార్..యింకా ఆలోచిస్తూ టైం వేస్ట్ చేస్తారేంటి?''

''వీళ్లొకళ్ళు. అసలే చలిజ్వరం వచ్చేలా రామనాథంగాడి జోకు. దానికి మైకులా అరుస్తూ వెధవ సలహాలు వీళ్లున్నూ'' అనుకుంటూ

కాంటీన్ వైపునకు వెళ్తే ఆ టాపిక్ మారుతుందని అవసరం లేకపోయినా అటు వేపుగా బయల్దేరాడు.

అపుడే ఎపుడు వచ్చిందో టైపిస్ట్ తను వెళ్లేసరికి ముసి ముసి నవ్వులు నవ్వుతూ ఎదురుగా కుర్చీ ఆఫర్ చేస్తోంది.

ఈవిడగారేం యక్ష ప్రశ్నలు వేస్తుందో, కూర్చున్నాడేగాని చెప్పవలసిన సమాధానాన్ని వూహించుకుంటూ ముళ్లమీద కూర్చున్నట్లు కూర్చున్నాడు పూర్ పరాంకుశం.

''ఫ్రీగా కూర్చోండి. దీనికేమీ ఛార్జ్ వుండదు!'' నవ్వింది నీరజ.

''ఆవులిస్తే ప్రేవులు లెక్కపెట్టడం అంటే యిదే కాబోలు'' అనుకుంటూ...

''అబ్బే అదేం లేదండి. కంఫర్ట్‌గానే కూర్చున్నా!''

''నలుగురిలో చెప్పడానికి సిగ్గుపడ్డా. అందుకోండి నా శుభాకాంక్షలు. ఈ రాత్రి ఆ మొదటి రాత్రంత సంతోషంగా గడవాలని నా కోరిక''

పెళ్లికాకపోయినా పెద్ద ఆరిందాలా నీరజ పలికిన పలుకులకు థాంక్స్ అంటూ లేచి తిరిగి తన సీటులో కొచ్చేశాడు పరాంకుశం!

సమయం నాలుగు కావస్తోంది.

''మిమ్మల్ని ఆఫీసర్‌గారు పిలుస్తున్నార్ సార్!'' ఓ వెధవ ఫోజు పెట్టి టోపి సవరించు కుంటూ చెప్పాడు ప్యూన్ అప్పలకొండ.

''అలాగే లేరా! నీకూ లోకువైపోయాను. వెధవ ఫోజు నీవున్నూ!'' చిరచిరలాడుతూ అన్నాడు.

తానిచ్చిన ఫోజు ఏమిటో! ఆ లోకు వేమిటో! అర్థంకాక ఓ వెర్రి చూపు చూసి టోపి ఎడంచేత్తో తీసి కుడిచేత్తో తన బట్టతలను ఓపాము పామి గుమ్మందగ్గర స్టూలుమీద చతికిలబడ్డాడు అప్పలకొండ.

''నమస్తేసార్!'' ఆఫీసర్‌కు విష్ చేసి వినయంగా రెండు చేతులు వెనక్కి పెట్టి నిలుచున్న పరాంకుశాన్ని ఎగాదిగా చూస్తూ

''ఏమోయ్ పరాంకుశం! ఏమిటీ రాతలు. కంట్రాక్టర్ రంగారావుగారి బిల్లుమీద పెళ్లని వ్రాశావు. టైపిస్ట్ కీయవలసిన నోట్సుమీద ఫస్ట్‌నైట్ అని వ్రాశావు. ఏమయింది నీకు?''

చేసినదానికి సిగ్గుపడ్తూ అసలు విషయం ఆఫీసర్‌గారి చెవినీ వేశాడు పరాంకుశం.

''బెస్టాఫ్‌లక్ అయితే యింటికి ఫో! ఇవాళ్టికి పర్మిషనిచ్చేశా!'' ఏకళ నున్నాడో ఎంత కొంపలంటుకుంటున్నా అనుమతి నీయని ఆఫీసర్‌కి, థాంక్స్ చెప్పి ఆఫీసు నుంచి బైటపడ్డాడు. మార్కెట్ వైపునకు దారితీశాడు. వెదురువేళ్ల బుట్ట ఒకటి సంపాదించాడు. ఓ ముప్పయి రూపాయలిచ్చి పూవులు జాగ్రత్తగా బుట్టలో అమర్చి తామరాకు వేయించి పది గులాబీలు కూడ వేయించి ప్యాక్ చేయించాడు.

ఫ్యాన్సీ షాప్‌లోనికి అడుగుపెడ్తూండగానే

''రండిసార్ నమస్కారం! చాలాకాలానికి వచ్చారు! ఈమధ్య రానే రాలేదు యిలా!'' అంటూ షాపువాడు వేసే అన్ని ప్రశ్నలకు

వీడికీ తెలిసిపోయిందేమిటీ వ్యవహారం కొంపదీసి- అని మనస్సులోనే అనుకున్నాడు.

''ఏం లేదయ్యా! ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువయి రాలేకపోయా! అంతే! సరే కాని ఓ మంచి సెంటుబాటిల్, అగరువత్తులప్యాకెట్, అత్తరు సీసాలు ఇయ్యి!''

''అలాగే సార్. నెంబర్ వన్ లాంటివిస్తా. మొన్న ఎస్సయ్‌గారి పాపకు మొదటిరాత్రి అరేంజ్‌మెంట్స్‌కి యివే తీసుకుని వెళ్లారు. ఇంతకీ ఎవరికిసార్!'' చనువుకొద్ది అడిగాడు షాపుఓనర్ సాయి!

''నాకే! కాదు కాదు మాకే! తడబడ్డం తప్పలేదు పరాంశకుశానికి. చిరునవ్వులు చిందిస్తూ తను కూడ మొదటిరాత్రి వార్షికోత్సవం బ్రహ్మాండంగా చేసుకోవాలని తలుచుకుంటూ ఎదురుగా బీరువాలోంచి ఓ సెంటు సీసా, అగరుబత్తి ప్యాకెట్ తీసి ప్యాక్ చేసి పరాంకుశం చేతిలో వుంచాడు సాయి.

డబ్బులిచ్చేసి పూలపాకెట్‌తో సహా తన సైకిలు మీద హుషారుగా పాటలు పాడుకుంటూ ఈ అవకాశాన్ని కలగచేసిన తమ్ముడుకి, చెల్లాయికి మరోసారి ధన్యవాదాలు చెప్పుకుంటూ ఇంటికి చేరాడు.

చేతిలో ప్లాస్టిక్ సంచి, పూలబుట్టతో లోపలికి వచ్చి ఆతృతగా తన శ్రీమతి కొరకు రెండు గదులు కలియ తిరిగాడు. ఎక్కడా కనపడలేదు. వీధి అరుగుమీద కూర్చుని పత్రిక చదువుచున్న ఎదురింటి ప్లీడర్‌గారి అమ్మాయిని అడిగాడు.

''దీప్తి! మీ ఆంటీ ఏదమ్మా'' అని

''ఏమో అంకుల్! యిపుడే వస్తానని నన్ను కూర్చోబెట్టి వెళ్లారు''

---

**A జోక్స్**

## థ్రిల్ తెలీని విషయం

''నిన్ను తాకితేనే కరెంటుషాక్ కొట్టినంత ఫీలింగ్ కలుగుతుంది కదా, మరి నీతో 'సంసార సుఖం' అనుభవిస్తుంటే ఎలా వుంటుందో?'' ఆశగా అన్నాడు ప్రియుడు.

''ఏముంది! ఎయిడ్స్ సోకినంత థ్రిల్లింగ్ పొందుతావంతే'' సింపుల్‌గా చెప్పేసింది ప్రియురాలు.

-చలపాక ప్రకాష్ (విజయవాడ

''నువ్వు గర్భవతివా ఎలా జరిగిందే ఈ ఘోరం?'' కోపంగా అడిగింది తల్లి, పెళ్లికాని కూతుర్ని.

''నువ్వే కదా తెలీని విషయం ఏదైనా వుంటే ఆ ఎదురింటి కృష్ణని అడిగి తెలుసుకోమన్నావు, నేను అడిగాను సమాధానం ఇలా చెప్పాడతను'' తాపీగా చెప్పింది కూతురు.

-కృష్ణశ్రీ (తెనాలి)

అంటూ పత్రికలో తల దూర్చేసింది దీప్తి.

''ఎక్కడికి వెళ్లింది చెప్మా!'' బట్టలు మార్చుకోవడానికి తన బెడ్‌రూమ్‌కు వెళ్లాడు.

ఆశ్చర్యం! అది తను నిత్యం పడుకునే బెడ్‌రూమేనా అని అనుమానం వచ్చి రూమంతా పరికించి చూసాడు. తనదే! సందేహం లేదు. మంచం తమదే. నోడౌట్. అదే మంచం. ఎటొచ్చీ దానిమీద దుప్పటి సరికొత్తది. ఆ మంచానికి చుట్టూ దోమతెర. కొత్త తలగడ గలేబులు. వానిపై స్వీట్ డ్రీమ్స్ స్లోగను వున్నాయి.

మంచానికి దగ్గరలో తలవైపున ఓ టీపాయ్. దానిపై అందమైన గుడ్డ. ఆపిల్స్ తెల్ల ద్రాక్షపళ్లు, అగరువత్తుల స్టాండ్, చక్కెరకేళీ అరటిపళ్లు. దానిమ్మపళ్లతో నిండుగా వుంది. చక్కటి అలంకారాలతో అచ్చం శోభనం గదిలా అలంకరించి వుండడం చూచి ఒక్కసారి పరాంకుశం మనసు పరవశించిపోయింది.

**డబ్బులిచ్చేసి పూలపొకెట్‌తో సహా తన సైకిలు మీద హుషారుగా పాటలు పాడుకుంటూ ఈ అవకాశాన్ని కలగచేసిన తమ్ముడుకి, చెల్లాయికి మరోసారి ధన్యవాదాలు చెప్పుకుంటూ ఇంటికి చేరాడు. చేతిలో ప్లాస్టిక్ సంచి, పూలబుట్టతో లోపలికి వచ్చి ఆత్రుతగా తన శ్రీమతి కొరకు రెండు గదులు కలియ తిరిగాడు. ఎక్కడా కనపడలేదు.**

కాని అరుగుమీద దీప్తి వుండటంతో బావుండదని భావించి తమాయించుకుంటూ ఈల వేసుకుంటూ బాత్‌రూమ్‌కు దారితీశాడు.

సబ్బు అరిగిపోయేదాకా ఒళ్ళు తోమేడు. చక్కగా స్నానం ముగించుకుని తమ పెళ్లినాడు ధరించి దాచుకున్న తెల్లలాల్చీ, పాలిస్టర్ పంచి ధరించాడు. తెచ్చిన సెంటు బాటిల్ ఓపెన్ చేసి ముక్కుపుటాలదరిపోయేలా రాసుకున్నాడు. 'ఏ వెరైటీలు చూపిద్దామా యీ రోజు' అని ఆలోచిస్తూ శ్రీమతికొరకు ఎదురుచూస్తున్నాడు పరాంకుశం.

ఎదురుగా రంగు రంగుల పట్టుచీరలతో, చేతుల్లో కుంకుమ భరిణల్తో గంధపు గిన్నెలు, పన్నీరు బుడ్డిలతో వస్తూన్న పేరంటాళ్లు, వాళ్ల మధ్య మెరిసే తారలా వస్తున్న ప్రభను చూసేసరికి మతిపోయింది పరాంకుశానికి.

శ్రీమతితోపాటు రెండురోజుల క్రితమే పెళ్లయిన ఎదురింటి సూర్యం మాష్టారి రాధ తెల్లటి చీరలో, వయ్యారంగా సిగ్గుపడ్తూ నడచి వస్తోంది. అందరు లోన గదిలోకే వస్తూండటంతో సభ్యతకోసం ఇవతలి కొచ్చేశాడు పరాంకుశం.

''అమ్మయ్య వచ్చారా! నేచెప్పినవన్నీ తెచ్చారా! లేదా!'' అంటూ దగ్గరకు వచ్చింది హడావుడిగా ప్రభ.

''ఈరోజు సూర్యం మాష్టారి అమ్మాయి రాధకు శోభనం ముహూర్తం. వాళ్ల యింటివారికి ఏదో అశుభం కబురు తెలిసిరావడం, పెళ్లివారికి కబురు పంపే వ్యవధి లేకపోవడం వల్ల మనింట్లో ఏర్పాటు చేయమంది. కాదనలేక సరేనన్నా! ఎలాగూ మనిల్లు ఖాళీయేకదా అని!'' అంటూ పరాంకుశం జవాబు కోసం చూడకుండా.

''పెళ్లి వారు వచ్చే టైమయింది. ఎక్కడకూ వెళ్లిపోకండి. వచ్చిన వార్ని ఆహ్వానించండి.'' అంటూ లోపలికి వెళ్లిపోయిన ప్రభను చూసి నిజంగానే జుట్టుపీక్కున్నాడు పూర్ పరాంకుశం!

★




కేశవర్ధిని...

షాడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం

పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె.
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్ది చుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




కేశవర్ధిని
తలనూనె

కేశవర్ధిని ప్రొడక్ట్స్ మద్రాసు-600 087